

# వడ్డించని విస్తరి

చెల్లూరి సీతారామేశ్వరరావు

రాజేశ్వరికి రెండ్రోజులనుంచి తల నొప్పిగా వుంటోంది. అయినా ఆమె భర్తతో చెప్పలేదు. గంగాధరానికి తెలిస్తే రంగాచారి దగ్గరకి పరుగెత్తి కషాయం పట్టుకొస్తాడని. ఆ రోజు సాయంత్రం మున్సబుగారింటికి పేరంటానికి వెళ్ళినప్పుడు అక్కడికి దగ్గర్లో వున్న రూరల్ ఆసుపత్రికి వెళ్ళింది. శేషుని అక్కడ చూసి నిర్ఘాంత పోయింది. "నువ్వా...నువ్వా..."

"శేషునే. ఇక్కడ డాక్టరుని." రాజేశ్వరిని చూడగానే అతడికి ప్రాణం లేచి

వచ్చింది రెండు రోజులైంది అతడు యిక్కడికి వచ్చి ప్రొద్దుటపూడు చెల్లాచెదురుగా పేషంట్లు వచ్చేవారు సాయంత్రం కాంపౌండరూ, తనూ గోళ్లు గిల్లుకుంటూ కూర్చోవడమే పైగా ఆసుపత్రి వూరికి దూరంగా వుంది. ఆ నిశ్శబ్ద వాతావరణానికి అతడు అలవాటుపడలేదు.

అప్రయత్నంగా కల్సుకున్నందుకు ఆశ్చర్యపడ్డారు. వద్దన్నా గతం గుర్తుకు వచ్చేస్తోంది యిద్దరికీ. నోళ్లు మూగనోము పట్టినా మనసులు మాట్లాడు కుంటున్నాయి.

శేషు వాస్తవంలో పడి కాంపౌదర్ని ఏదో పనితో వూళ్లోకి పంపించి రాజేశ్వ రిని ప్రక్క వసారాలోకి తీసుకెళ్ళాడు. "కూర్చో" అంటూ కుర్చీ చూపించాడు.

రాజేశ్వరికి తలనెప్పి స్థానంలో తీయని నెప్పి బయలుదేరింది. అందరి లాగే తామూ ప్రేమించుకున్నారు. పెళ్ళి చేసుకుందా మనుకున్నారు. రాజేశ్వరి యింటికి రాగానే వాళ్ళ నాన్న సంబం ధంతో రెడీగా వున్నాడు. రాజేశ్వరి తన ప్రేమ కథ చెప్పి బావురుమంది.

"చేసుకుంటావా...నన్ను ఎండ్రిన్ తాగమంటావా?" తండ్రి సూటిగా అడిగాడు. రాజేశ్వరి కుటుంబానికి కట్టుబడి గంగాధరానికి రెండవ భార్య అయింది.

"నన్ను క్షమించు శేషూ" రాజేశ్వరి వెక్కి వెక్కి ఏడ్చింది శేషు దగ్గర కొచ్చాడు. ఆమె చెయ్యి గుండెలకి హత్తుకుని ధైర్యం చెప్పాడు, "విధి వెక్కిరించింది మనల్ని" అంటూ.

తర్వాత రాజేశ్వరి ఎన్నో ప్రశ్నలు వేసింది

నాకింకా పెళ్ళిచేసుకునే డైలమా రాలేదు. మీ వూరొచ్చి రెండ్రోజు లయింది. ఇంతలో హఠాత్తుగా మీ దర్శన మయింది.

రాజేశ్వరి మందు తీసుకోకుండానే యింటికి వెళ్ళిపోయింది. తలనెప్పి బాధ ఆమెకి లేదు. ఆ రాత్రి గంగా ధరంతో తమ వూరివాడే నని చెప్పి శేషుకి తమ యింట్లో రెండు గదులు యివ్వడానికి ఒప్పించింది. డాక్టరు అవసరం, అందులో అందుబాటుగా యాభై నిండాక తనకీ లాభమేనని గంగాధరం ఒప్పుకున్నాడు. తనకి లాభం లేకపోయినా రాజేశ్వరి కోరితే కాదనలేడు.

ఆ రోజునుంచి రాజేశ్వరిలో చైతన్యం వచ్చింది. ఇంతకుముందు లంకంత యిల్లు నైమిశారణ్యంలా కనిపించేది గంగాధరం ఎక్కువభాగం పొలంలోనే వుంటాడు. పాతిక ఎకరాలు సంపా దించినా అతడికి కాంక్ష పోలేదు. నిత్యా వసరాలు దగ్గరలో వున్నా రాజేశ్వరికి ఏదో వెలితి. అసంతృప్తి. రేడియో, పుస్తకాలతో కాలం గడపడం ఆమెకి దుర్భరమైంది.

శేషులో కొత్త వెలుగు వచ్చింది.




వున్న పోలీసోద్యోగి తనవైపు మొదట ఆశ్చర్యంగానూ, తర్వాత అదోలాగానూ చూడ్డం సీతారామయ్యగారికి ఆశ్చర్యం కలిగించింది.

"చూసారా సార్! మనిషిచూస్తే ఎలా వున్నాడో. అంతవయసొచ్చినా ఆ బుద్ధులు చూడండి. ఈ మనిషి చూస్తే పరిస్థితి యిలావుంది. 'ఇక్కడికి పోనియ్యి, అక్కడికిపోనియ్యి' అంటూ మొత్తం వూరంతా తిప్పి, రెండుగంటల్నుంచీ నా దుంపతెంపేస్తున్నారు సార్. 'నేనింటికి పోవాలి, మీటర్లో అయినంత మట్టుకు యిచ్చెయ్యండి' అంటే-యీ మనిషేమో తాగుబోతు మాటలాడుతుంది యీయనగారేమో డబ్బుల్లేవంటాడు. చూస్కోండి యెలావుందో ప్రపంచం ......" అంటూ యింకా ఏదో చెప్ప బోయిన టాక్సీడ్రైవరు చట్టుక్కున ప్రక్కకితిరిగి, ఆశ్చర్యంగా చూసాడు.

పోలీసోద్యోగి అయోమయంగా చూసాడు.

ఆడమనిషి జాలిగా చూసింది.

కాని-తన కాళ్ళల్లో పట్టు సడలి చెవులు మొద్దుబారి, కళ్ళు మసకలు కమ్మి, మెదడు దిమ్మెక్కి, గుండె స్థంభించి తను నేలకొరిగి పోతున్నట్టు సీతారామయ్యగారికి తెలీదు.